19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 30 నవంబర్ 2024 పేజీలు : 8

### పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని

## విజయవంతం చేయండి

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 :** కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించే పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలనీ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శుక్రవారం ఎస్ ఆర్ ఆర్ మైదానం సభ స్థలిలో భూమి పూజ చేసి ఏర్పాట్లను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఎల్ఐసి ఉద్యోగులు, డాక్టర్లు లు వివిధ రంగాల ప్రముఖులు, భారీ ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు..ఆయన వెంట రవీందర్ రెడ్డి, ఎర్రం శెట్టి మునిందర్ ,మహిపాల్ రెడ్డి,యూత్ లీడర్



కోమటిరెడ్డి అశోక్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు

### పలు అభివృద్ధి పనులకు

## మంత్రి పొన్నం శ్రీకారం

**చురకలు విలేఖరి ,చిగురుమామిడి ,నవంబర్ 29 :** చిగురుమామిడి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మండలంలోని నవాబ్ పేట గ్రామంలో 20 లక్షల రూపాయల తో నిర్మించిన నూతన పంచాయతీ రాజ్ భవనాన్ని, 10 లక్షల రూపాయలతో నిర్మించిన రజక నూతన భవనాన్ని, 10 లక్షలతో నిర్మించిన యాదవ సంఘ నూతన భవనాన్ని ప్రారంభించారు.చిగురు మామిడి మండలం ముదిమానిక్యం లో 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.చిగురు మామిడి మండల కేంద్రంలో శుక్రవారం సభలో భాగంగా అంగన్ వాడి & ప్రి ప్రైమరి స్కూల్ పిల్లలకు యూనిఫాం పంపిణీ చేశారు.చిగురు మామిడి -2 కి 12



లక్షలతో అంగన్ వాడి నూతన భవనానికి శంఖు స్థాపన చేశారు.బాల్య వివాహ ముక్త భారత్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ పమేలా సత్పతి..కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ ప్రఫుల దేశాయ్ , హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఆర్డీవో మహేష్ ,ఇతర అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూచిగురు మామిడి మండల కేంద్రంలో అంగన్ వాడి పిల్లలకు యూనిఫాం పంపిణీ శుక్రవారం సభలో మహిళలంతా ఐక్యంగా ఉండి బయట సమాజంలో ఎలా ఉండాలి ఆరోగ్యకరంగా ఎలా ఉండాలనే దానిపై వారి అనుభవాలను చెప్పారు.కుటుంబానికి నూతన సభ్యులుగా భర్తకు ఆ -2లో

### ప్రపంచ చరిత్రలో మరపురాని

## మైలురాయి దీక్ష దివస్





**చురకలు ప్రతినిధి, కరీంనగర్ నవంబర్ 29 :** కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం అసన్నమైందని, ఇందుకు ప్రజలందరు సంఘటితం కావాలని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ అలుగునూర్ లో జరిగిన కేసీఆర్ దివాస్ దీక్షా సభలో ఆయన మాట్లాడారు.అమలుకు నోచుకోని హామీలిచ్చి ప్రజలను పక్కదారి పట్టించే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు తిరబడే రోజులు దగ్గర పడుతున్నాయన్నారు.నప్రభుత్వ ఒంటెద్దు పోకడలను అడ్డకట్ట వేసేందుకు ప్రజలు మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. రేవంత్ అధికారం చేపట్టి సంవత్సర కాలం కావస్తుంది కదా ఒక్కసారి ప్రలలోకి జనం నీకు ఏలా షాపనార్ధాలు పెడుతున్నారో అర్థం అవుతుందన్నారు. ఎక్కడికైనా పోదాం ఏడాది పాలన ఎలా ఉందో ప్రజలు చెబుతారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలను ఓవైపు ప్రజలు చీదరించుకుంటున్నారని, అది చాలక కాంగ్రెస్ ప్రభుత్వ ఏముఖం పెట్టుకుని విజయటోత్సవాలు అర్థం కావడం లేదన్నారు.2001లో కేసీఆర్ టిఆర్ఎస్ ను స్థాపించి రాజీలేని పోరాటం చేశారని,చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించగలిగాడని టీఆర్ఎస్ రాష్ట్ర -2లో

## ధాన్యం కొనుగోలును సమర్థవంతంగా చేపట్టాలి

**చురకలు ప్రతినిధి, కరీంనగర్,నవంబర్,29 :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను అధికార యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం న్యూఢిల్లీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్రం నుండి రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, కొండ సురేఖ, రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పౌరసరఫరాలు,






మార్కెటింగ్ శాఖల అధికారులతో వరి ధాన్యం కొను గోలు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్రంలో దాదాపు. 8 012 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో సన్నరకం, దొడ్డురకం దాన్యం కొనుగోలులో ఎలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం త్వరలో రేషన్ కార్డుదారులకు, వసతిగృహాలు, గురుకులాలకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టనున్నందున ఆ దిశగా సన్న రకం ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, నీడ, ఇతర అన్ని మౌలిక వసతులు కల్పించాలని, గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలిపారు. నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ధాన్యం తూకంలో తరుగు చేయకూడదని, ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్ లలో సంబంధిత రైతుల వివరాలు నమోదు చేసి వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు ధాన్యాన్ని -2లో

### వయో భారం..

## ఆసరా అవసరం

- కొడుకుల ఆదరణ కరువు..వేధింపుల వ్యధలు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెరుగుతున్న వృద్ధుల సంరక్షణ కేసులు..ప్రజావాణి , ట్రిబ్యునల్‌కు ఫిర్యాదులు
- సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ సేవలు..అవగాహన సదస్సులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 29 :** వృద్ధాప్యంలో తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడాల్సిన కొందరు కొడుకులు,కూతుర్లు పట్టించుకోవడం లేదు.మలి సంధ్యలో కష్టాలు పడుతూ ..నిస్సహాయులై ఆసరా కోసం కంట తడి పెడుతున్న వృద్ధులు ఉమ్మడి జిల్లాలో ఎందరో ఉన్నారు. ఆస్తుల కోసం వేధింపులకు గురి చేయ డం,ఆస్తులను బలవంతంగా తమ పేరిట మార్చుకోవడం,ఆ తర్వాత పోషణ,వైద్యఖర్చులు చూసుకోక పోవడం,చేయి -2లో

## వాల్మీకి ఆవాసంకు వాటర్ ఫిల్టర్ అందజేసిన రాజేశుని శ్రీనివాస్



**చురకలు విలేఖరి జగిత్యాల, నవంబర్ 29:** వాల్మీకి ఆవాసం జగిత్యాలలో దాదాపు తల్లి లేదా తండ్రి మరియు ఇద్దరు లేని (60) మంది పిల్లలు చదువుకుంటున్నారు. వారి దాహార్తి తీర్చడానికి వాటర్ ఫిల్టర్ అవసరం వున్నదని ఎలగందుల కైలాసం, ఉప కోశాధికారి, వాల్మీకి ఆవాసం ద్వారా తెలుసుకున్న, జిల్లా అవోప అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ తన కుమారుని జన్మ దినం సందర్భాన్ని పురస్కరించుకొని (60) మంది పిల్లలకు సరిపోయే పెద్ద వాటర్ ఫిల్టర్, ట్యాంక్ మరియు ఇనుప టేబుల్ ను వారి భార్య సుమలత, మనుమడు జక్కు శ్రీయాన్ అగస్త్య చేతులమీదిగా వాల్మీకి ఆవాసం జగిత్యాల యాజమాన్యానికి అందజేసి తన దాతృత్వం ను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కైలాసం, నర్సింగ రావు విశ్రాంత ఉపాధ్యాయులు, సత్యనారాయణ మరియు మల్లేశం గారు వాల్మీకి ఆవాసం ఇంచార్జి మరికొంతమంది పాల్గొన్నారు. కైలాసం, విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ వాల్మీకి ఆవాసం జగిత్యాలకు వాటర్ ఫిల్టర్, ట్యాంక్ మరియు ఇనుప టేబుల్ అందజేసి,ఆర్య వైశ్యులకు, జగిత్యాల వాసవి మ్యారేజ్ వాట్సాప్ గ్రూపుల ద్వారా (345) ఉచిత వివాహాలు కుదిరించి ఇంకా జగిత్యాల వాసవి సేవాదళ్ వాట్సాప్ గ్రూపుల ద్వారా దాతల సహాయంతో (32) ఆర్య వైశ్యుల కుటుంబాలకు ఇప్పటివరకు అందాజా (20) లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన రాజేశుని శ్రీనివాస్ని అభినందించినారు. మున్ముందు వారు ఇంకా ఎంతో మందికి తన సేవలు అందించాలని కోరారు.

### బీసీల నినాదం....

## రాజ్యాధికార సాధన కావాలి

రాజ్యాధికారంలో బీ సీల వాటా నినాదంగానే మిగిలింది. ఓట్లలో తక్కువ శాతం వున్న వారు ఎక్కువ శాతం వున్న ఓటర్లను శాసించడం న్యాయమా? బీసీలకు శాపమా?మోసపూరిత మాటలతో కప్పిపుచ్చడం, మోసపూరిత పథకాలతో మోసగించడం.ఓట్ల కోసం టిక్కెట్ల ఆశతో మరిపిస్తున్నారు. విభేదించే బీసీ నేతలను తొలగిస్తున్నారు.అధికార దుర్వినియోగంతో అణిచివేస్తున్నారు.చట్టసభల్లోకి రాకుండా అడ్డుకునే సంస్కృతి నెలకొంది. బీసీ లకు అన్యాయమే వరమైంది.పాలకులు చెప్పేది కొండంత.. చేసేది రవ్వంత. అందులో బి సి లకు న్యాయం జరిగేది అణువంత.నాయకుల మాటల్లో బీ సీ ల జపం.. చేతల్లో జాప్యం. బీసీ లకు జరిగేది శూన్యం..రాజకీయ పార్టీలు బి సి లకు టికెట్ల కేటాయింపులో వివక్ష చూపుతున్నాయి, బీ సీ కులాల్లో వివాదాలు సృష్టిస్తున్నాయి.బీ సీ లంటే ఓటు బ్యాంకు కాదు రాజ్యాధికారం కోసం పోరాడే సైనికులు అందుకు కదలాలి యువకులు చట్ట సభల్లో బీసీ గళం వినిపించాలి మేధావులు పార్టీల జెండాలు మోసే బోగీలు కారాదు, రాజ్యాన్ని ఏలే రాజ్యాధికారులు బీసీ లు.బీసీ లను ఆదుకునే పార్టీలు విజయం వైపు పరుగులు పెడతాయి.బీసీ లను అణగదొక్కే పార్టీలు పతనం వైపు పరుగులు పెడతాయి.ఇది నిజం. అక్షర సత్యం. జనాభాలో సగం ఉన్న బీ సీ లను అంటరాని వారిగా పరిగణించి,శాసన సభల ప్రవేశాన్ని అడ్డుకునే పార్టీలను ఓటనే వజ్రాయుధంతో ఓడించడానికి అలుపెరగని పోరాటం చేయాలి. సొమ్ము ఒకరిదైతే, సోకు ఒకరిది అన్నట్లుగా. ఓట్లు మావి, సీట్లు మీవి, శ్రమ బి సి లది సంపద పై అజమాయిషీ అగ్రవర్ణాలది బీ సీ బహుజనుల నినాదం అరణ్య రోదనగా మారింది.శాసనసభలో అడుగుపెట్టని ఎం బీ సీకులాలకు బీసీ ఉప కులాలకు సార్వత్రిక ఎన్నికలలో టిక్కెట్లు ఇవ్వడం రాజ్యాధికారంలో భాగస్వామ్యం పెంచడం ద్వారా, సామాజిక-ఆర్థిక పంపిణీ నిష్పక్షపాతంగా జరగాలి, రాజకీయాల్లో బీ సీల ప్రాతినిధ్యం పెంచాలి. వికేంద్రీకృత అధికార పంపిణీలో బిసిల వాటా పెరగాలిబిసిలు కులవృత్తులకు పరిమితం కాకుండా రాజకీయంలో రాణించాలి.బి సి మహిళా యువత శాసన నిర్మాతలు గా ఎదుగాలి, బి సి ల సత్తా చూపాలి.. చట్టం ముందు అందరూ సమానులే, రాజ్యాధికారంలో మాత్రం కొందరికే అవకాశాలు.రాజకీయ పార్టీలు దంధ్వ నీతిని విడనాడాలిజంభాలో 5 శాతం వున్న అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు ఉంటే 60శాతం జనాభా వున్న బిసిలకు 25 శాతం రేజర్వేషన్స్ తో వివక్షకు గురవుతు సామాజిక న్యాయం అందని ద్రాక్ష అయ్యిందిబి సి ల సాధికారిత సాధనకు ఉద్యమించాలి.బి సి పట్ల వివక్ష విడనాడాలి.రాజకీయ సమతుల్యత పాటించాలి. రాజ్యాంగం ముందు పౌరులందరు సమానమే అన్న రాజ్యాంగ లక్ష్యంనెరవేర్చాలి.ఎన్నికల ముందు బి సి లు ముద్దు.టికెట్ల పంపిణీ లో బి సి ల కు వద్దు.నేర చరితులు ధనస్వాములు 'ఎన్ 'ఆర్' ఐ ల స్కాం వీరులకు, మాఫియా డాన్ల కు టికెట్ల పంపిణీ లో పెద్ద పీట వేసే రాజకీయ పార్టీల సంస్కృతి సాంప్రదాయాలు వ్యూహాలు కుటుంబ వారసత్వ రాజకీయాలు ప్రజాస్వామ్యాన్ని ధనస్వామంగా, నేరస్వామ్యంగా మార్చే దుస్థితికి దిగజార్చాయి నేటి రాజకీయాలు.

# వయో భారం.. ఆసరా అవసరం...

**మొదటి పేజీ తరువాయి....** చేసుకోవడం వంటి ఘటనలతో ఆ వృద్ధ తల్లిదండ్రులను కృంగి పోయేలా చేస్తున్నారు.ఆశ్రమాల్లో చేర్పిస్తున్నారు.కారణాలు ఏవైనా తల్లిదండ్రులను ఒంటరి వారిని చేయడంతో వారు విసిగి వేసారి ఇంటి నుంచి వెళ్ళిపోవడమో,ఆత్మహత్యలకు పాల్పడడమో చేస్తున్నారు.వీరి స్థితిగతులు మార్చాలని ,తగిన చేయూతనిచ్చి అండగా నిలవాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అనే ప్రభుత్వ గుర్తింపు సంఘం రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేస్తోంది. ఆ సంఘం రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సర్వే ప్రకారం వృద్ధులను వేధిస్తున్న వారిలో కొడుకులు 60 శాతం,కొడళ్లు 26 శాతం,కూతుర్లు 14 శాతం మంది ఉన్నారని ,అసోసియేషన్ తరపున అన్ని జిల్లాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, నిరాదరణకు గురవుతున్న వయోధికులకు ఆసరాగా ఉంటూ ట్రిబ్యునల్ లో వారి తరపున కేసులు దాఖలు చేస్తూ పరిష్కరించ దానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి ,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తెలిపారు. జగిత్యాల పట్టణంలో ఓ వార్డుకు చెందిన వృద్ధుడు కొడుకు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తుండడంతో ఇంటిని వదలి వెళ్ళిపోయాడు.ఇదే పట్టణంలో నలుగురు కొడుకులు ఆమెకు వస్తున్న పెన్షన్ డబ్బుల కోసం చేయిచేసుకుంటూ, నిరాదరణకు గురిచేస్తు చివరికి ఊరవతల ఉన్న శ్మశాన వాటిక లో విడిచి వెళ్లగా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా సంక్షేమ అధికారికి సమాచారం అందించగా,ఆ వృద్ధురాలిని సఖీ కేంద్రంలో ఉంచి సేవలు అందిస్తున్నారు.జగిత్యాల జిల్లాలోని కోరుట్ల కు చెందిన ఓ కొడుకు వృద్ధ తండ్రిని పోషించక పోవడంతో ఆర్డీవో ను ఆశ్రయించారు.ఆర్డీవో ఇచ్చిన తీర్పు ను పాటించని ఆ కనికరం లేని కొడుకుకు 3 నెలల జైలు శిక్ష విధించారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ కుమారుడు తన తండ్రి పేరిట ఉన్న ఆస్తులన్నీ తన పేరిట పట్టా మార్పు చేయించికొని నిరాదరణకు గురిచేస్తున్న పరిస్థితిలో ఆర్డీవో దృష్టికి తేగా ఆ కుమారునికి కౌన్సెలింగ్ ఇచ్చారు.జైలు శిక్ష,జరిమాన,ఆస్తి తిరిగి తండ్రి పేరిట మార్పు,గురించి ఆర్డీవో వివరించడంతో ఆ కుమారుడు పరివర్తన చెందాడు. లిపెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని గొల్లపల్లి లో ఆస్తి వివాదం కారణంగా కొడుకు సింగరేణి రిటైర్డ్ కార్మికుడైన తన తండ్రి మధునయ్యను త్రోసి వేయగా కిందపడి మృతి చెందాడు.జమ్మికుంటలో ఓ వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది.జగిత్యాల రూరల్ మండలంలో ఓ వృద్ధురాలు తాను పడుకున్న మంచాన్ని చితిగా భావించి నిప్పంటించికొని లోకాన్ని వీడింది.

**వృద్ధుల సంరక్షణ చట్టం ఇలా...** వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదేనని 2007లో వచ్చిన సీనియర్ చట్టం చెబుతోంది. సొంత సంపాదనతో పోషించుకోలేని వయోధికులు తమ పిల్లల నుంచి పోషణ,వైద్య ఖర్చులు అడగవచ్చు.ఆస్తులని కూడా వెనక్కి తీసుకొనేలా ప్రభుత్వం చట్టాన్ని సవరించింది.ఈ ఏడాది ఆత్మహత్య లు,మిస్సింగ్ కేసులు. జగిత్యాల జిల్లా మిస్సింగ్ ఆత్మహత్యలు08 కరీంనగర్ జిల్లా..మిస్సింగ్ 27 ఆత్మహత్యలు 35 సిరిసిల్ల జిల్లా మిస్సింగ్ ఆత్మహత్యలు 06 పెద్దపల్లి జిల్లా మిస్సింగ్ 04 ఆత్మహత్యలు 09.ఈ ఏడాది ట్రిబ్యునల్ కు అందిన ఫిర్యాదులు. జగిత్యాల జిల్లా వచ్చినవి 66 పరిష్కారం 56 విచారణ దశ 10 కరీంనగర్ జిల్లా వచ్చినవి 48 పరిష్కారం 19 విచారణ దశ 25 సిరిసిల్ల జిల్లా వచ్చినవి 38 పరిష్కారం 12 విచారణ దశ 26 పెద్దపల్లి జిల్లా వచ్చినవి 34 పరిష్కారం 18 విచారణ దశ15 వీటిపై దృష్టి సారించాలి. - సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వయోధికులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి.అన్ని మున్సిపాలిటీల్లో వయోధికుల డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

ప్రస్తుతం ఏజెన్సీ తో కొనసాగుతున్న హెల్ప్ లైన్ 14567 కు బదులుగా 100,104 మాదిరిగా ప్రభుత్వ హెల్ప్ లైన్ను అందుబాటులోకి తేవాలి.వృద్ధులైన పురుషులకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. వయోధికులకు అన్నిప్రభుత్వ,కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు ప్రభుత్వం తరపున అందించాలి.అన్ని జిల్లా,డివిజన్,మండల కేంద్రాల్లో ప్రభుత్వం తరపున వృద్ధాశ్రమాలు నిర్మించాలని మా తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరాం.

### ప్రపంచ చరిత్రలో మరపురాని

## మైలురాయి దీక్ష దివస్

**మొదటి పేజీ తరువాయి....** వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు కొనియాడారు.తెలంగాణకు పునర్జన్మనిచ్చింది కరీంనగర్ జిల్లాయేనని కరీంనగర్ ప్రజలు ఉద్యమ స్ఫూర్తి చూపకుంటే తెలంగాణ వచ్చేది కాదని ఆయన స్పష్టం చేశారు. సభలో పాల్గొన్న మాజీ మంత్రి,ఎంఎల్ఏ గంగుల కమలాకర్ మాట్లాడుతూ 2001లో ఉవ్వెత్తున ఎగసిన పడిన ఉద్యమానికి తలొగ్గే విధిలేని పరిస్థితుల్లో అనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వక తప్పలేదన్నారు.ఎంతో మంది యువకులు ప్రాణ త్యాగాల పునాదులతో రాష్ట్రాన్నిసాధించిన ఘనత కేసిఆర్ తో పాటు తెలంగాణ ప్రజలకు దక్కుతుందన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకుంటే కేసిఆర్ అడుక్కునే పరిస్థితి వస్తుండేదంటూ సిఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని కేటీఆర్ ఏద్దవా చేశారు. ఈ సభలో మాజీ రాజ్యసభ్యుడు బండ ప్రకాష్,మాజీ ఎంఎల్ఏ లు సంకే రవిశంకర్, రసమయి బాలరకిషన్,టీఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షుడు జివి రామ క్రష్ణారావు,జిల్లా పరిషత్ మాజీ చేర్ పర్సన్ కమనుల్ల విజయ, మాజీ సివిల్ సప్లై కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ రవిందర్ సింగ్, మేయర్ సునీల్ రావు, బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులు పాల్గోన్నారు.

### ధాన్యం కొనుగోలును

## సమర్ధవంతంగా చేపట్టాలి

**మొదటి పేజీ తరువాయి.....** తరలించాలని తెలిపారు. ధాన్యం దిగుమతిలో రైస్ మిల్లర్లు ఆలస్యం చేయకుండా అధికారులు పర్యవేక్షించాలని, రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం, అలసత్వం వహించినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధిత రైతు ఖాతాలలో నగదు 3 రోజులలోగా జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 30న రైతు పండగ విజయోత్సవం లోపు రైతుల ఖాతాలలో 2 లక్షల రూపాయల లోపు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు.

### పలు అభివృద్ధి పనులకు

## మంత్రి పొన్నం శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి.....** ఇంటి కోడలిగా బాధ్యతలు నిర్వహిస్తూనే ..మీ ఆకాంక్షలు నెరవేర్చుకోవచ్చున్నారు.మెజారిటీ మహిళలు భర్త కి అండగా వారు కుటుంబాన్ని తోడుగా ఉంటున్నారు.గర్భిణీ గా ఉన్నప్పుడు మనం ఏం ఆలోచన చేస్తామో పిల్లలకు కూడా అదే ఆలోచన చేస్తమన్నారు.మంచిగా చదవడం ,మాట్లాడడం జ్ఞానం సంపాదిస్తే పిల్లలకు వస్తుందన్నారు.శుక్రవారం సభ ద్వారా ప్లాస్టిక్ వాడకుండా కార్యక్రమాన్ని నిర్వహించాలని..ప్లాస్టిక్ వాడడం వల్ల వేడి వేడి పదార్థాలు కరిగి క్యాన్సర్ కి కారణం అవుతున్నాయన్నారు.ప్రతి ఊర్లో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నాం.. ప్రతి ఫంక్షన్ లో స్టీల్ వాడాలన్నారు.ప్రతి హెూటల్ లో స్టీల్ వస్తువులు వాడాలన్నారు.ఇలా వాడల్లో శుక్రవారం సభలో తీర్మానం చేపించాలని కోరారు. నేను ఎక్కడికి వెళ్ళినా స్టీల్ ప్లేట్ తీసుకుపోయి అందులోనే తింటున్ననన్నారు.గ్రామ మహిళా అంజలి ఆకాంక్షలు నెరవేరుస్తమన్నారు.పద్మ ,సంపూర్ణ ఆయమ్మ లు బాగా పని చేస్తున్నారా అని అడిగారు.ఏ సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తున్నామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 గ్యాస్ వస్తుందన్నారు.ఎవరికైనా రాకపోతే మండల ఆఫీస్ లో పిర్యాదు చేయాలన్నారు.త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ,రేషన్ కార్డులు వస్తున్నాయన్నారు.రెండు లక్షల రూపాయల రుణమాఫీ కానీ వారికి కుటుంబ నిర్ధారణ పూర్తైన వారికి రేపు 4 లక్షల మందికి ఇస్తామన్నారు. మహిళలకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.కోతులతో పంటలకు ఇబ్బందులు అవుతున్నాయి..

## ఖండాంతర ఖ్యాతిని ఆర్జించిన ఏల్చూరి

ఏల్చూరి విజయరాఘవ రావు (నవంబర్ 3, 1925 - నవంబర్ 30, 2011) ఖండాంతర ప్రఖ్యాత భారతీయ సంగీత కారుడు, వేణుగాన విద్వాంసుడు, సంగీత దర్శకుడు, సంగీత బాణీలు సమకూర్పులో నిష్ణాతుడు, నర్తకుడు, బహుభాషా కోవిదుడు, ప్రయోక్త, సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత, "పద్మశ్రీ" విజేతయైన అత్యంత ప్రతిభా వంతుడు. "రఘుపతి రాఘవ రాజారాం" పాట స్వరకర్త. మహాత్మా గాంధీనే తన రామధున్ కార్యక్రమం ద్వారా మెప్పించాడు.

# ఇద్దరు నకిలీ విలేకర్లు అరెస్ట్ : సిఐ.నిరంజన్ రెడ్డి



**చురకలు విలేఖరి,మేట్ పల్లి,నవంబర్,29 :** మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి చెందిన ఓ కిరాణషాపు యజమాని దగ్గర, విలేకర్లమని చెప్పి నాలుగు వేల రూపాయలను తీసుకున్న ఇద్దరు నకిలీ విలేకర్లను అరెస్ట్ చేసినట్లు మెట్పల్లి సిఐ. నిరంజన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే..మల్లాపూర్ మండలం సాతారాం గ్రామానికి చెందిన చౌదారపు వెంకట రమణ అనే వ్యక్తి, గత ఆదివారం రోజున కిరాణ సామానులు కొనుగోలు చేయడానికి తన కారులో మెట్పల్లికి వచ్చాడనీ ,సామాన్లు కొనుగోలు చేసి తిరిగి తన స్వగ్రామానికి కారులో వెళ్తున్న సమయంలో, గుండమీద శేఖర్ అనే వ్యక్తి తన కారులో స్పీడుగా వచ్చి, మండలంలోని వేంపేట గ్రామ శివారులో గల వేంకటేశ్వర ఫంక్షన్ హాలు దగ్గర వెంకటరమణ కారును ఆపి, తాను రిపోర్టర్నని చెప్పి కారులోగల సామాన్లను చిందరవందర చేశాడు. పోలీస్ స్టేషన్కు వెళ్దామని చెప్పి వెంకటరమణను తన కారులో ఎక్కించుకుని మెట్పల్లి బస్టాండ్ దగ్గర తన కారును ఆపి, యూట్యూబ్ ఛానల్ రిపోర్టర్ రాంగిరి కార్తిక్కి ఫోన్ చేసి పిలిపించాడు. హుటాహుటిన అక్కడికి వచ్చిన కార్తిక్, శేఖర్తో కలిసి పది వేల రూపాయలను వెంకటరమణను డిమాండ్ చేశారనీ తెలిపారు. గత్యంతరం లేక బాధితుడు తన ఫోనులో ఉన్న నాలుగు వేల రూపాయలను ఫోన్ పే చేసాడు. అదే సమయంలో ఈ విషయాన్ని ఎవ్వరికైనా చెబితే చంపుతామని ఆ ఇద్దరు నకిలీ రిపోర్టర్లు బెదిరించారనీ ,దాంతో, చేసేదేమి లేక అక్కడి నుండి వెళ్లిపోయిన వెంకటరమణ తన భార్యకు, మిత్రులకు విషయం చెప్పడంతో, అతనికి ధైర్యం చెప్పి, శుక్రవారం రోజున మెట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి ,కచ్చితమైన సమాచారం మేరకు ఇద్దరు నిందితులు రిలయన్స్ పెట్రోల్ బంక్ దగ్గర ఉన్నారని తెలుసుకుని, అక్కడకు వెళ్లి శేఖర్, కార్తీక్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారనీ సిఐ తెలిపారు.పంచుల సమక్షంలో వారి నుండి రెండు సెల్ఫోన్లు, ఒక కారు, ఒక బైకును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. అలాగే వీరిద్దరు వ్యక్తులను నకిలీ రిపోర్టర్లుగా గుర్తించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇక నుండి ఎవరైనా నకిలీలు విలేకర్లమని చెప్పి డబ్బులు వసూళ్లకు పాల్పడుతే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# గణితంపై సాధించు పట్టు, అదే నీ ఉన్నత భవితకు మెట్టు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 29 :** విద్యార్థులు విద్యాభ్యాసంలో అన్నిసబ్జెక్టులతో పాటు గణితం పై పట్టు సాధిస్తే జీవితంలో మరో ఉన్నతమైనమెట్టు సాధించినట్లు అవుతుందని మండల విద్యాధి కారి భోనగిరి ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ గణిత ఫోరం వెల్గ టూర్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండలస్థాయి గణితం టాలెంట్ టెస్ట్ నుశుక్రవా రం నిర్వహించి బహుమతి ప్రధా నోత్సవం చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జీవితం లో స్థిరపడాలంటే గణి తం పై పట్టు సాధించడం అవస రమన్నారు. గణిత సాధన వల్ల విభిన్న ఆలోచనా విధా నాలు అలవడతాయని, లెక్కలు అంటే భయం వీడి ఆసక్తి పెంపొందిం చేందుకు ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు దోహదపడతాయని ఎంఈఓ ప్రభాకర్ స్పష్టంచేశారు. కరీం నగ ర్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ మంచాల సురేష్ కుమార్ తన తల్లిదండ్రులు వెంకట స్వామి,సరోజనల జ్ఞాపకార్థం విద్యార్థుల కు మెమొంటోస్ స్నాక్స్ విరాళం గా అందించారు. విజేతలుగా నిలిచిన ఎస్ అమూల్య, ఏం వైష్ణవి జెడ్పి ఎచ్ ఎస్ వెల్గటూర్, కే అంజలి జెడ్పి ఎచ్ ఎస్ ముత్తునూరు, ఎం సుశాంత్, ఏం సంజయ్ ఆదర్శ పాఠశాల కుమ్మరిపల్లి, జి భాను ప్రసాద్ బిసి గురుకుల పాఠశాలల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు చిప్ప నందయ్య, మండల గణిత ఫోరం అధ్యక్షులు మాదాడి శ్రీధర్ రెడ్డి, గణిత ఉపాధ్యాయు లు యాలం కొండాల్ రెడ్డి, సతీష్ కుమార్,సీనియర్ ఉపాధ్యాయు రాలు పద్మలత, సి ఆర్ పి వైద్య వెంకటేష్, వివిధ పాఠశాల ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ



**చురకలు విలేకరి,మల్లాపూర్, నవంబర్ 29 :** మండలంలోని గుండంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్ర భవనానికి రూ.12 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. అలాగే మండలంలోని సాతారం గ్రామంలో ఇటీవల గల్ఫ్ దేశంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం చేసిన రూ. 5లక్షల ప్రొసిడింగ్ పత్రాన్ని అందజేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గోర్రెపల్లి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి చెరువు ఆయకట్టును పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి వరిధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈయన వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంతడుపు పుష్పలత– నర్సయ్య, నల్ల రాజన్న, పుంద్ర శ్రీనివాస్ నల్ల బాపురెడ్డి, మరిపెల్లి సత్తమ్మ– మల్లయ్య, ఆనంద్ గౌడ్, జీవన్ రెడ్డి గోపిడి శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి హారతి ఏర్పాట్లు పరిశీలన



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 29 :** నేడు జరిగే గోదావరి హారతి కార్యక్రమం కోసం నది తీరం లో కార్యక్రమ యొక్క ఏర్పాట్లను శు క్రవారం నిర్వాహకులు పరిశీలించారు. గోదావరి హారతి కార్యక్రమంలో ఎతిషే శ్వరా నంద స్వామి, గోదావరీ, హారతి వ్యవస్థాపక అధ్యక్షులు పొల్సాని మురళి దార్ రావు పాల్గొంటున్నారని రాష్ట్ర కో కన్వీనర్ దమేరా రాంసు దకార్ రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, బందారి లక్ష్మణ్,బెజ్జరపు లవన్, గాజు భాస్కర్, సంగి శేఖర్ కందల నరసింహ మూర్తి, సురేంద్ర మోహన్, శివ లింగం లక్ష్మి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన జిల్లా విద్యాధికారి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 29 :** నూతనంగా జగిత్యాల జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన రాములు శుక్రవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిఈఓ. రాములుకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రిక అందజేత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 29 :** జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో శుక్రవారం జగిత్యాల అర్బన్, రూరల్ మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మిషన్ కాంపౌండ్ లోని సి ఎస్ ఐ వెస్లీ చర్చిలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్రేట్ చైర్మన్, వెస్లీ చర్చ్ ఆలయ గురువు రైట్ రెవ జీవరత్నం, జాన్సన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతకు ప్రతీకలుగా ప్రభుత్వ పాఠశాలలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 29 :** వివిధ రకాల వినూతన కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి ప్రభుత్వ పాఠశాలలు సృజనా త్మకతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం వెల్గటూర్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వయం పాలనా దినోత్సవ కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడా రు.చిన్నారులు ఉపాధ్యాయులు గా మారి విద్యా బోధనచేయడం వల్ల వారిలోని సృజనాత్మకత బహిర్గతం అయిందన్నారు.విద్యార్థి దశ నుంచి చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని అభిలషించారు. మధ్యాహ్న భోజన సమయంలో తీసుకో వలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బండెల అనిల్ కుమార్,ఉపాధ్యాయులు గోనె సత్యం, నరేష్ కుమార్, వీరబత్తిని శ్రీనివాస్, గాజుల రమ్యశ్రీ, ఐతఆర్పి శ్రీలత, సి ఆర్పి వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరుకు తోట దగ్ధం



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 29 :** ఆరు కాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి ప్రమాదవశాత్తు చెరుకు తోట దగ్ధం కావడంతో రైతు పెట్టుబడి సాయంతో పాటు పంట దిగుబడిని నష్టపోయిన సంఘటన రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది.రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన సంకూరి రాజారెడ్డి, సోమ నారాయణరెడ్డికి చెందిన సుమారు 4 నాలుగు ఎకరాల చెరుకు తోటలకు నిప్పు అంటుకొని దగ్ధమైందని ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని అన్నారు.

# ఆహ్లాదకరమైన వాతావరణం కోసమే అర్బన్ ఫారెస్ట్ అభివృద్ధి

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 29 :** పట్టణ ప్రజల ఆహ్లాదకరమైన వాతావరణం కోసం రూ. 2 కోట్ల తో అంబారిపేట సమీపంలో అర్బన్ ఫారెస్ట్ ను అభివృద్ధి చేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం జగిత్యాల పట్టణ 25 వ వార్డులో 10 లక్షలతో, 10 వ వార్డు లింగంపేటలో 8 లక్షల తో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల పట్టణం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పరిసర గ్రామాలు,శివారు ప్రాంతాలు మున్సిపల్ లో కలపడం జరిగిందన్నారు. టి ఆర్ నగర్,శంకుల పల్లి,గోవింద్ పల్లి,లింగం పేట,తదితర ప్రాంతాల్లో కోట్లలో నిధులు మంజూరు చేసి ఆయా ప్రాంతాల అభివృద్ధి కి కృషి చేశామన్నారు. లింగంపేట బస్తీ దవాఖానా మంజూరు అయిందని, టెండర్ ప్రక్రియ నడుస్తోందన్నారు. పట్టణంలో అన్ని కుల సంఘాలకు నిధులు మంజూరు చేశామన్నారు. వైకుంఠదామలకు సైతం నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తామని వెల్లడించారు. పట్టణంలో 12 జోన్ లను,120 పైగా సర్వే నెంబర్లను మార్చడం వల్ల ప్రజలకు ఉపయోగంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు ఆరుముల్ల నరసమ్మ పవన్, సిరికొండ భారతి రాజయ్య, దుమాల రాజ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రాజీరెడ్డి, నర్సయ్య,రాజేశం,రాకేశ్,కిషోర్,చిరంజీవి ,నరేశ్,ఎఈ శరణ్ తేజ , కౌన్సిలర్లు, వార్డు నాయకులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెలబస్‌లో మార్పులు జరగాలి : స్టేట్ టీచర్స్ యూనియన్



**చురకలు ప్రతి నిధి,ధర్మపురి, నవంబర్,29 :** పదవ తరగతి పరీక్షల్లో గ్రేడింగ్ విధానం రద్దుచేసి వంద మార్కులకు పరీక్ష నిర్వహిస్తున్నందున దానికి అనుగుణంగా పాఠ్యపుస్తకాల సెలబస్ లో కూడా మార్పులు చేపట్టాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని కోరింది. శుక్రవారం ధర్మపురి మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను పెంచడానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలలో కూడా మార్పులు జరగాల్సిన అవసరం ఉందని,సీసీఈ బోధన విధానంలో పూర్తిగా కృత్యాధార బోధన వల్ల సమయం వృధా కావడం , విద్యార్థులు ఇంటర్నెట్ కి అలవాటు పడటం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.గణితం , భౌతికశాస్త్రం, జీవశాస్త్రం , సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాలలో అనవసరపు పాఠాలు , అంశాలు చాలా ఉన్నాయని, విద్యార్థికి సైతం భారంగా పరిణమించాయని అన్నారు. యూనిట్ల సంఖ్యను తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు.నేటి విద్యార్థి పెడదారి పడుతున్న సంఘటలు ఎన్నో జరుగుతున్నందున నైతిక విద్య , వ్యాయామ ఆరోగ్య విద్య , జీవన నైపుణ్యాల విద్య వంటి వాటిపై ప్రత్యేక పాఠ్యపుస్తకాలు రూపొందించి ప్రత్యేక ఉపాధ్యాయుల నియమించాలని కోరారు.ఉపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, ప్రాథమిక పాఠశాలలో సైతం సబ్జెక్టు వారిగా టీచర్లను నియమించాలని, కామన్ స్కూల్ విధానం ద్వారానే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ప్రభుత్వానికి సూచించారు. ఉపాధ్యాయుల ప్రమేయం లేకుండా మధ్యాహ్న భోజన పథకం నిర్వహించాలన్నారు.పదవ తరగతికి మార్కుల విధానం మాదిరిగానే మిగతా అన్ని తరగతులకు అదే విధానాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ,గుండెల నరేష్ , బండి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే...



**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 29 :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంపై అనవసరపు విమర్శలు, ఆరోపణలు చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని, తెరచాటున రాజకీయాలు చేయడంలో వారికి పెట్టింది పేరని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మెట్ పల్లి మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. గత పది సంవత్సరాలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం లేకనే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సహకారం చేసిన కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు. ఈ విషయాన్ని బీజేపీ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ, రాష్ట్రాల అభివృద్ధిని పక్కనపెట్టి మత రాజకీయాలను చేయడం మాత్రమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కులాలను, మతాలను విడగొట్టే ప్రయత్నం చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు అనుగుణంగా పాలనను అందించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైనందునే మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో తక్కువ సీట్లకు పరిమితం చేసి ప్రజలు జలక్ ఇచ్చారని గుర్తు చేశారు. ఇక ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన బీఆర్ఎస్ పార్టీని గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం ఇవ్వకుండా ఆ పార్టీకి పుట్టగతులు లేకుండా చేసిన విషయం మర్చిపోవద్దన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడగొట్టడానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పనిచేసిన విషయం ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. కాగా అధికార దాహంతో స్వార్థ రాజకీయాలు చేస్తే ఏ పార్టీకైనా ప్రజల్లో విశ్వాసం ఉండకుండా పోతుందని, ఈ విషయాన్ని బీజేపీ పార్టీ గుర్తుంచుకోవాలని హితువు పలికారు. తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమ కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించి అధికారాన్ని అప్పగించారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి అధిష్టానం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బీజేపీ పార్టీ నేతలు మతిభ్రమించి అనవసరపు విమర్శలకు పాల్పడుతున్నారని ఎద్దేవా చేశారు. జగిత్యాల జిల్లాలో ఏకైక వ్యవసాయ ఆధారిత పరిశ్రమ అయినా ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని నాశనం చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వమని, అప్పట్లో ఆ ప్రభుత్వం కర్మాగార లేఆఫ్ ప్రకటించినప్పుడు బీజేపీ నేతలు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ముత్యంపేట చక్కెర కర్మగారాన్ని పునరుద్ధరణ చేయడానికి కసరత్తులు ప్రారంభించిందని, ఈ విషయం తెలుసుకోకుండా బీజేపీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, అనవసరపు రాద్ధంతాలకు పోయి బీజేపీ నాయకులు తమ విలువను పోగొట్టుకోవద్దని సలహా ఇచ్చారు. ఈ సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పన్నాల మాధవరెడ్డి, మార్గం గంగాధర్, పార్టీ నాయకులు పిప్పెర రాజేష్, చెర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, బుర్ర మహేందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కు పంపిణీ



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 29 :** రాయికల్ మండలం ఉప్పు మడుగు గ్రామానికి చెందిన కుంచపు లక్ష్మి కేడీసీసీ బ్యాంక్ ఖాతాదారురాలు ఇటీవల మృతి చెందగా ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కును కేడీసీసీ బ్యాంకు మేనేజర్ మార్కండేయ మృతురాలి భర్త భూమయ్యకు శుక్రవారం అందించారు.ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన,సురక్ష బీమా పాలసీలను వినియోగించుకోవాలని కోరారు. ఫిక్స్ డిపాజిట్ లపై 7.60శాతం నుండి 8.10 శాతం వరకు అత్యధిక వడ్డీని ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ,బ్యాంకు సిబ్బంది రమ్య, సింగిల్ విండో సీఈఓ లు ఉపేందర్ రావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ



**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 29 :** రాయికల్ మండలం భూపతి పూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గంగరాజం గుండెపోటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కరీంనగర్ పట్టభద్రులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, సాగర్,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 29 :** హైదరాబాదులో డిసెంబర్ ఒకటో తేదీన జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని రాయికల్ మండల మాలల సీనియర్ నాయకులు చెంగలి గంగాధర్ అన్నారు.ఆదివారం పట్టణంలో ఉదయం 5 గంటలకు బస్సులో వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాల కుల సంఘం మండల్ నాయకులు గుర్రం రత్నాకర్,వేల్పుల ప్రవీణ్ కుమార్,నీరటి శ్రీనివాస్,అక్కవత్తుల అభి, ఇంద్రాల నిశాంత్, జక్కుల శ్రావణ్,బత్తుల దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 29 :** నిరుపేదలకు సీఎం సహాయనిధి వరమని టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు అన్నారు. శుక్రవారం మెట్ పల్లి లోని ఆయన నివాసంలో సీఎం సహాయనిధి ద్వారా 12 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 6,25,478 రూపాయల విలువ గల చెక్కులను టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, కల్లెడ గంగాధర్,యండి జఫర్,బైండ్ల శ్రీకాంత్,మొగిలి రాజేందర్,నిమ్మల రాజు తదితరులున్నారు.

# స్తంభాలకు డబ్బులు చెల్లించి ఏడాది కావస్తున్న పట్టించుకోని సెస్

**-నిజామాబాద్ విద్యుత్ ఫోరం ( సిజిఆర్ఎఫ్ )కు ఫిర్యాదు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 29 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తన పొలం వద్ద మూడు విద్యుత్తు పోళ్ళ కోసం మెటీరియల్ కోసం విద్యుత్ కనెక్షన్ కోసం సిరిసిల్ల సెస్ ఎం డి పేరిట డబ్బులు చెల్లించి సంవత్సరం కవస్తున్నా సెస్ సిబ్బంది పట్టించుకోవడంలేదని నిజామాబాద్ జిల్లా విద్యుత్ ఫోరం (సిజిఆర్ఎఫ్ ) అధికారులకు శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రైతు అల్లం రాజం ఫిర్యాదు చేశారు.తన పొలం వద్ద మూడు విద్యుత్ స్తంభాలు అవసరమనీ సెస్ సిబ్బంది చెబితే మూడు ఫోళ్ళకు 8647 రూపాయలు, 21- 11 -2023 రోజున సిరిసిల్ల సెస్ ఎండి పేరిట నగదు చెల్లించామని దీంతో సెస్ ఏఈ ఆరు నెలల క్రితం మూడు ఫోళ్ళు పంపారని ఇప్పటివరకు సెస్ సిబ్బంది మూడు ఫోళ్ళను పాతలేదని మెటీరియల్ ఇవ్వలేదని కనెక్షన్ ఇవ్వలేదని రాజం ఫోరం అదికారులకు ఫిర్యాదు చేశారు .జాప్యం వల్ల తమకు నష్టం జరుగుతుందని దీనికి బాధ్యులు ఎవరిని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుని మూడు ఫోళ్ళు వెంటనే పాతి మెటీరియల్ ఇప్పించాలని విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ఆయన ఫోరం అధికారులకు శుక్రవారం ఇచ్చిన పిర్యాదు లో ఆయన పేర్కొన్నారు,,

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**-అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి**
**-గ్రానైట్ క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలి**
**-ప్రతి క్వారీ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలి**
**-కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 :** జిల్లాలో ఖనిజ అభివృద్ధి సంస్థ పరిధిలోకి వచ్చే కంకర, గ్రానైట్ తదితర క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఈ మేరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, నిబంధనలు అతిక్రమించకుండా చూడాలని ఆదేశించారు.శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నీటి పారుదలశాఖ, భూగర్భగనులశాఖ, రెవెన్యూ శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడారు.గ్రానైట్ క్వారీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ, ఏలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నిబంధనలు పాటించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కంకర గ్రానైట్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి క్వారీ ప్రవేశ ద్వారం, బయటకు వెళ్లే ద్వారంతో పాటు పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని,జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలన్నారు. 15 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.వీటి మానిటరింగ్ ను నిర్వాహకులకు కాకుండా అధికారులు చూసుకోవాలని సూచించారు.డిఫాల్ట్ అయిన 67 క్వారీల్లో పనులు జరగడానికి వీల్లేదన్నారు.ఆ క్వారీలకు వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపి వేయాలని ఆదేశించారు. వే బిల్లులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తే సీజ్ చేయాలన్నారు.దీనిపై అటవీ, రవాణా, పోలీస్, రెవెన్యూ, ఖనిజశాఖ అధికారుల తో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో అధి కారులు అన్ని రకాలుగా క్వారీలను తనిఖీ చేసి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో rdo మహేశ్వర్,మైనింగ్ ఏడి రామాచారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గిరిజన గురుకుల, ఆశ్రమ పాఠశాలల

# కాంట్రాక్టు టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**-కమిషనర్ ఆఫీసు ముందు ఎల్.హెచ్.పీస్ ధర్నా**
**-కమిషనర్ కు వినతి పత్రాన్ని సమర్పించిన గిరిజన సంఘాలు**




**చురకలు విలేఖరి,హైదరాబాద్, నవంబర్ 29 :** గిరిజన సంక్షేమ శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని గిరిజన శాఖ కమిషనర్ ఆఫీసు ముందు లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్. పి.ఎస్) ధర్నా నిర్వహిం చడం జరిగింది. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కు మరియు గురు కులాల సెక్రటరీ గారికి మెమొరాండం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జాటోత్ కిషన్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా ఫూల్ సింగ్ నాయక్, ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చుల ఎర్రయ్య లు వినతి పత్రాన్ని సమర్పించారు. ఎల్.హెచ్. పి.ఎస్ జాతీయ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ గురుకులంలో 451 మంది బోధ నేతర కాంట్రాక్టు ఉద్యోగులు, గిరిజన ఆశ్రమ పాఠశాలలో 1804 మంది కాంట్రాక్టు ఉపాధ్యాయులు 25 సంవత్సరాల నుంచి విధులను నిర్వహిస్తున్న పాలకులు రెగ్యులర్ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెగ్యులర్ అయ్యేవరకు టైం స్కేల్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన గురుకుల బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగులకు 12 నెలల జీతం ఇప్పించుటకై గిరిజన కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన గురుకులంలో కళాశాల, పాఠశాలలో ఉద్యోగం చేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులకు జీతాలు పెంచాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని రిమాండ్ చేశారు.అవుట్సోర్సింగ్, స్విపింగ్ శానిటేషన్, క్యాటరింగ్ టెండర్ విధానాన్ని పూర్తిగా రద్దుచేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంటిజెన్సీ వర్కర్, దినసరి ఉద్యోగులకు వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ఫూల్ సింగ్ నాయక్ వివరించారు.నాలుగవ తరగతి ఉద్యోగులకు 50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రతి కుటుంబానికి హెల్త్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బచ్చుల ఎర్రయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదివాసి హక్కుల పోరాటం సమితి. గిరిజన గురుకులం బోదిని తర సంఘం నాయకులు డిఎస్ వెంకన్న హుస్సేన్ నాయక్ ప్రసంగి,ధనుంజయ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ ధర్నా పోలీసుల నిర్బంధం మధ్య జరిగింది. ముఖ్య కార్యకర్తలు పోలీసుల నిర్బంధాన్ని ఛేదించి కమిషనర్ ఆఫీసులో చొరబడి వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో 200 మంది కాంట్రాక్టు ఉద్యోగులను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని కిషన్ నాయక్ డిమాండ్ చేశారు.



## జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్. రామ్మోహన్



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 29 :** కరీంనగర్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఎన్నికలు ఈ నెల 28 కరీంనగర్ టీఎన్జీవోభవన్లో నిర్వహించిన ఎన్నికల్లో వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథపాలకుడు ఎన్. రామ్మోహన్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఎన్నిక అయ్యారు.ఎన్నికైన సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే రాజిరెడ్డి అధ్యాపకులు చిట్టి మల్ల భాస్కర్,జైపాల్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.ఇట్టి ఎన్నికలలో సహకరించిన రాష్ట్ర టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావుకి జిల్లా టీజీవో అధ్యక్షుడు కాళీ చరణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మధ్యాహ్న భోజనంలో శుభ్రత పాటించాలి

**-ఎంఈవో సుద్దాల శోభారాణి**



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 29 :** మధ్యాహ్న భోజనం విషయంలో తప్పనిసరిగా శుభ్రత పాటించాలని వీణవంక ఎంఈవో సుద్దాల శోభారాణి సూచించారు. మండలంలోని పలు పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులకు శుక్రవారం ఓరియెంటేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తప్పనిసరిగా ప్రతీ ఒక్కరూ శుభ్రత పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రతినిధులు పులి అశోక్ కుమార్, సంతోష్ కుమార్, నాగిరెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్



**చురకలు ప్రతినిధి ,కరీంనగర్,నవంబర్,29 :** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సాంబమూర్తి ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 నుండి ప్రజా పాలన విజయోత్సవాలు

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 : డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు జిల్లాలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. విజయోత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయోత్సవాల సందర్భంగా జిల్లాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నామని తెలిపారు. విద్యాశాఖ తరఫున విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వైద్య శాఖ తరఫున హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లాలో నర్సింగ్ కళాశాల, ట్రాన్స్ జెండర్ క్లినిక్, కళాభారతి ప్రారంభోత్సవాలు చేస్తామని అన్నారు. డిసెంబర్ 9 వరకు అన్ని శాఖల అధికారులు తమ శాఖ పరిధిలో షెడ్యూలు ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పై సమీక్ష**

జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సంబంధిత అధికారులతో కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్, మంచినీరు, రోడ్లు వంటి సౌకర్యాలను పూర్తి చేయాలన్నారు.

**వసతి గృహాలను సందర్శించాలి**

మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తమ పరిధిలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలను విధిగా సందర్శించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. విద్యార్థులకు ఇస్తున్న పోషకాహారాన్ని తనిఖీ చేయాలన్నారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, హాజరు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించాలన్నారు. ముఖ్యంగా పరిశుభ్రమైన తాగునీటి సరఫరా పై తమకు నివేదిక ఇవ్వాలని అన్నారు.

**సర్వే 100 శాతం పూర్తి చేయాలి**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 100% పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ కారణాల రీత్యా అక్కడక్కడా కొన్ని ఇండ్లు మిగిలిపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పూర్తయిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ చేసుకునేందుకు మండల ప్రత్యేక అధికారులు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ముద్రించిన "ప్రజారోగ్యం-కుటుంబ సంక్షేమం" కరదీపికను కలెక్టర్ ఆవిష్కరించారు. సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలపై ఈ కరదీపిక వైద్య సిబ్బందికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ముస్లిం షాది ఖానా పూర్తిస్థాయిలో

# నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయండి

**-జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



చురకలు విలేఖరి,హుజురాబాద్ ,నవంబర్,29 : పట్టణములో ముస్లింల సౌకర్యం కోసం 1999 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయంలో మంత్రిఇనుగాల పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో జామే మస్జిద్ ఈద్గా కబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి మేరకు ఇనుగాల పెద్దిరెడ్డి , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 20 గుంటల ఎస్సారెస్పీ ప్రభుత్వ స్థలం మంజూరు చేయించిన ఘనత మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి హయాంలో ఒక భవనం నిర్మాణం జరిగిందని ముజాహిద్ హుస్సేన్ అన్నారు. అప్పటి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చేయించారని ,అప్పటినుండి ఇప్పటివరకు ముస్లింల షాదీ ఖానా ప్రారంభం కాలేదని, ఇప్పటివరకు ఒక్క కార్యక్రమం కూడా జరగలేదని వీరి తర్వాత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రి ఈటల రాజేందర్ రెండుసార్లు ముస్లిం షాది ఖానాకు సందర్శించి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పిన,అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు దాని తర్వాత మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ ఇప్పటి హుజురాబాద్ నియోజవర్గం శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి కూడా ముస్లింల షాదీ ఖానా వద్ద సందర్శించి 14 రోజుల నాకు లోపే ముస్లిమ్స్ కమ్యూనిటీ సంబంధించిన నాయకులను పిలిపించి మాట్లాడి హుజురాబాద్ ముస్లిం పూర్తి స్థాయిలో నిర్మాణం కావడానికి నా ప్రయత్నం చేస్తానని అన్నారని తెలిపారు. ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం లో మైక్ పట్టుకొని చెప్పినారనీ,అప్పటినుండి ఇప్పటివరకు ముస్లిం షాది ఖానా గురించి మాట్లాడలేదన్నారు .ఈ మధ్యకాలంలో హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా ఖబరుస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరిగిన తర్వాత నూతనముగా ఎన్నికైన అధ్యక్షులు హోదాలో తాను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి ప్రణవ్ బాబు ను కలిసి ఒక అభ్యర్థన ఇచ్చినాని , తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరి చేయిస్తానని హామీ ఇచ్చినారన్నారు. కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా నిధులు ముస్లిం షాదీ ఖానాకు మంజూరు కాలేదన్నారు. నియోజక వర్గంలో ఉన్న నాయకులు ,రాజకీయాలను ప్రక్కకు పెట్టి హుజురాబాద్ నియోజకవర్గం ముస్లిం ప్రజల సంక్షేమం కొరకు కృషి చేయాలని హుజురాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రాస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ వి ప్రణవ్ బాబు కూ కలిసి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది కానీ 25 సంవత్సరాల నుండి ఇప్పటివరకు హుజురాబాద్ ముస్లిం షాదీ ఖానా లో ఒక్క కార్యక్రమం కూడా జరగలేదు అలాగనే హుజురాబాద్ షాదీఖానా మిగిలిపోయింది ప్రతి ఒక్క నాయకుడు హామీ ఇవ్వటమే తప్ప నిధులు మంజూరు చేయటం లేదు ఓట్ల సమయంలో వచ్చి ఇది చేస్తాం అది చేస్తాం అని హామీ ఇచ్చినారు తప్ప నిధులు మంజూరు అయితే ఇప్పటివరకు చేయలేదు 25 సంవత్సరాల నుండి హుజురాబాద్ పట్టణం ముస్లిం సోదరులకు ఇంకా ఎప్పుడు పూర్తిస్థాయిలో ముస్లిం షాది ఖానా నిర్మాణం జరుగుతుందని ఎదురుచూస్తున్నారు అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ మధ్యకాలంలో హుజురాబాద్ ముస్లిం సోదరులు కూడా ఈద్గా ఆవరణంలో కూడా ఒక కమిటీ కూడా నాలుగు సంవత్సరాల క్రితం తీసుకోవడం జరిగింది ఇప్పుడు నూతనంగా హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రాస్తాను మేనేజ్మెంట్ కమిటీ కలిసి హుజురాబాద్ పట్టణం లో ఉన్న ముస్లిం షాదిఖానకు పూర్తిస్థాయిలో నిర్మాణం చేయించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నామని హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఉన్న ముస్లిం షాది ఖానా అభివృద్ధి గూర్చి జిల్లా మంత్రులు ,శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ , కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, స్థానిక ప్రజాప్రతి నిధులు కృషి చేయాలని కోరారు.

## గోదావరి మహా హారతికి ఏర్పాట్లు

**-వివిధ పీఠాధిపతులతో ఏటా మహా హారతి**




**రామ కిష్టయ్య సంగన భట్ల...**

గోదావరి జీవనది కేంద్ర బిందువుగా, సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక జీవనాన్ని పునర్నించడమే ధ్యేయంగా దక్షిణ కాశీగా పేరొందిన గోదావరి తీరస్థ ధర్మపురి క్షేత్రంలో ఈనెల 30వతేదీ శనివారం రాత్రి గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గోదావరి హారతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, పరంధామాశ్రమ స్వామి పరబ్రహ్మ నందగిరి స్వాముల వారు, చండీ ఉపాసకులు, పాలెం మనోహర శర్మ ప్రత్యక్ష భాగస్వామ్యంతో, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని మురళీధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచంలోని అతి పెద్ద నదులలో గోదావరి ఒకటి. గోదావరి జల సంపద ప్రపంచం లోని అత్యంత పొడవైన నైలునది కన్నా ఎక్కువ. గోదావరి సరాసరి పరిమాణం 4000 టీఎంసీలు. మహారాష్ట్ర లోని సహ్యాద్రి పర్వత శిఖరాలలో 1500 అడుగుల ఎత్తున పుట్టిన గోదావరి మహా రాష్ట్రలో 491 మైళ్ళు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 470మైళ్ళు ప్రవహిస్తూ సముద్రాన్ని చేరుతున్నది. బాసర, ధర్మపురి, మంథని, కాళేశ్వరం, పర్ణశాల, భద్రాద్రి, ద్రాక్షారామం దాటి, సాగరాన్ని సంగమిస్తుంది. గౌతమ మహర్షి తపస్సు చేత "గౌతమి"గా, గోహత్యా పాతకం పోగట్ట బడటం చేత "గోదావరి"గా పిలువబడే ఈ నది పార్శ్వ భూమియందు 100ఏళ్ళు శాంతి సౌభాగ్యాలు అందించిన శాతవాహన సామ్రాజ్యం విలసిల్లింది. కాకతీయ, చాళుక్య సామ్రాజ్యాల ఏలుబడిలో వర్ధిల్లింది. గోదావరి పార్శ్వ భూమిలోనే తొలి మాట పుట్టింది. తెనుగు సాహిత్యం హారతికి నీరాజనాలెత్తింది. వ్యవసాయం, పాడి పంటలకు గోదారే ఆధారం. గోదావరి లేకుండా మన మనుగడ లేదు. సంస్కృతి లేదు. వికాసం లేనేలేదు. అందుకే పర్యావరణ సంరక్షణ నేపథ్యంలో గోదావరిని రక్షించు కోవాలనే దృఢ సంకల్ప కారణంగా గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని 2012 నవంబర్ లో కార్తీక పూర్ణిమ రాత్రి మాజీ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి ఉమా భారతి, 2012లో విశాఖ శ్రీపీఠాధిపతి శ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి, 2014లో ప్రస్తుత ముఖ్యమంత్రి ఆదిత్యనాధ్, 2015లో గణపతి సచ్చితానంద సరస్వతీ స్వామి. 2016లో హరిద్వార్ మహామండలేశ్వర కైలాసానంద స్వామీజీ, అమరావతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివస్వామి, 2017లో శ్రీవాసుదేవానంద సరస్వతి స్వామి, శ్రీమాధవానంద సరస్వతి స్వామి సమక్షంలో నిర్వహించగా 2018లో, హిమాలయ మహా మండలే శ్వర ఉమాకాంత నందన స్వామీజీ భాగస్వామ్యంతో వైభవంగా నిర్వహించారు. 2019లో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామి, ఉత్తరాఖండ్ సంపూర్ణానంద బ్రహ్మచారి మహారాజ్ స్వామి, 2020లో కోవిడ్ కారణంగా గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిబంధనలకు లోబడి చండీ ఉపాసకులు పాలెం మనోహర శర్మ సమక్షంలో నిర్వహించారు. 2021లో తుని (ధర్మపురి శ్రీ మఠం) పీఠాధిపతి పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతీ స్వామి ప్రత్యక్ష భాగస్వామ్యంతో, చండీ ఉపాసకులు, పాలెం మనోహర శర్మ సమక్షంలో, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని మురళీధర్ రావు ఆధ్వర్యంలో గోదావరి మహా హారతి కార్యక్రమం నిర్వహించారు. 2022 నవంబర్ 21వ తేదీ సోమవారం సాయంత్రం పరంధామాశ్రమ స్వామి పరబ్రహ్మ నందగిరి స్వాముల వారు, చండీ ఉపాసకులు, పాలెం మనోహర శర్మ ప్రత్యక్ష భాగస్వామ్యంతో, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని మురళీధర్ రావు ఆధ్వర్యంలో మహా హారతి నిర్వహించారు. ఈ ఏడు ప్రధానంగా...పూజ్యశ్రీ అతిథేశ్వరానంద పర్వత శ్రీ అద్వైత పీఠం, శ్రీలంక విశ్వహిందూ మహాసంఘ్ భారత్ కర కమలముచే, ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పోల్సాని మురళీధర్ రావు ఆధ్వర్యంలో,గోదావరి తీరాన కన్వీనర్ వీర గోపాల్, కో కన్వీనర్ దామెర రాం సుధాకర్, బల్మూరి సంతోష్ రావు, జిల్లా అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, వి హెచ్ పి తెలంగాణ అధ్యక్షులు వీరన్నగారి సురేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు సంగి నర్సయ్య తదితరుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖ యాజ్ఞికులు పౌరాణికులు పాలెపు భరత్ శర్మ అదిగా పండితులచే సంకల్పం, పుణ్యాహ వాచనం, నవగ్రహ హోమాలు, అభిషేకం, రుద్రాభిషేకం, సూక్త హోమాలు, రుద్ర హోమం, పూర్ణాహుతి తదితర క్రతువులు నిర్వహించ తలపెట్టిన, పోల్సాని మురళీధర్ రావు దంపతులు కర్తలుగా పాల్గొనే సాంప్రదాయ కార్యక్రమాలకు ఘనమైన ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర కన్వీనర్ దామెర రాం సుధాకర్ వివరించారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు దీక్షా దివస్

**-9 ఏండ్ల బీఆర్ఎస్ పాలన తెలంగాణకు స్వర్ణ యుగాన్ని అందించింది**
**-మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విమర్శలు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 :** తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని, నేడు ఆనాటి ఉద్యమ చైతన్యాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకుందామని, తెలంగాణ అజరామర చరిత్రకు.. వీరోచిత సంతకం దీక్షా దివస్ అని రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ వొడితల లక్ష్మీ కాంతారావు అన్నారు. హన్మకొండ లో మొదటగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి, కాళోజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బాల సముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి కెప్టెన్ లక్ష్మీ కాంతారావుతో హాజరై మాట్లాడారు. రాష్ట్ర స్వీయ రాజకీయ అస్తిత్వం కోసం.. దీక్షా దివస్ స్ఫూర్తిగా పునరంకితం అవ్వాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ గతిని మలుపు తిప్పిన ఘట్టం దీక్షా దివస్ అని చెప్పారు. నాటి ఉద్యమ చైతన్యాన్ని మరోసారి గుర్తుకు తెచ్చుకుందామని తెలిపారు. దేశాభివృద్ధికి.. తెలంగాణను ఒక మోడల్‌గా నిలిపేందుకు ఆరోజే బీజం పడిందని అన్నారు. నవంబరు 29న దీక్షా దివస్ సందర్భంగా ఆనాటి చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ అజరామర చరిత్రకు.. వీరోచిత సంతకం దీక్షా దివస్ అని పేర్కొన్నారు. నవంబర్ 29, 2009 తన జీవితంలో మరచిపోలేనని చెప్పారు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా దగాపడ్డ.. తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలను తెంచేందుకు.. కేసీఆర్ నడుం బిగించిన రోజు ఇదని అన్నారు.రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడోనని నినదిస్తూ.. ఆమరణ నిరాహార దీక్షకు దిగి.. ఢిల్లీ పీఠం దిగి వచ్చేందుకు ఆరోజే నాందీ వాచకం పలికారని చెప్పారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి మెప్పించి కుల మతాలకతీతంగా తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు.

**తెలంగాణ ప్రజలను కాపాడుకునేందుకు మరో సంకల్ప దీక్ష చేద్దాం**

తెలంగాణలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. కాం గ్రెస్ కబంధ హస్తాల నుంచి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మరో సంకల్ప దీక్ష కూడా చేపట్టాల్సిన తరుణమాసన్నమైంది అన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో అణచివేత భయాందోళనలకు గురవుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో ఉమ్మడి రాష్ట్రం నాటి నిర్బంధాలు మళ్లీ వచ్చాయని ఆరోపించారు. తొమ్మిది ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ పాలన తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం స్వర్ణ యుగమైతే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని ఘాటుగా విమర్శించారు. హైదరాబాదును ప్రపంచ పటంలో అమెరికా లండన్ మాదిరిగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కే దక్కుతుందన్నారు. ఆటో డ్రైవర్ల నుంచి భవన నిర్మాణ కార్మికుల వరకు దారిద్రరేఖకు దిగువనున్న వారి నుంచి సంపన్న వర్గాల వరకు అన్ని వర్గాల ప్రజలు అణచివేత భయాందోళన గురవుతున్నారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో నేడు మళ్ళీ బిజెపి, కాంగ్రెస్ పార్టీల మెడలు వంచాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్థ పాలన చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీటింగ్ జరగడం లేదని, రేవంత్ రెడ్డి ప్రతి సభలో కేసిఆర్ స్మరణ చేయడం తప్ప, ఆయన ప్రజలకు ఏంచేస్తాడో చెప్పడం లేదని దుయ్య బట్టారు. దీక్ష దివస్ లో జయప్రదం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పడకేసిందని హామీలు నీటి మూటలు అయ్యాయని వాటిని ఎండగడతామని స్పష్టం చేశారు.

# రైతు పండుగకు ఆహ్వానం

**-రైతు వేదికల్లో సీఎం సభ ప్రత్యక్ష ప్రసారం**
**-రైతులందరూ తరలిరావాలి**
**-కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి,కరీంనగర్, నవంబర్ 29 :** ఈ నెల 30 వ తేదీన(శనివారం) రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు పండుగ వేడుకల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించి శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని 15 రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమము నిర్వహించను న్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులందరూ తమ గ్రామాలకి సమీపంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్న రైతు వేదికలకు పెద్ద ఎత్తున తరలివచ్చి, సీఎం ప్రసంగాన్ని వీక్షించాలని జిల్లా కలెక్టర్ కోరారు. చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, గన్నేరువరం, తిమ్మాపూర్, చిగురు మామిడి, మానకొండూరు, హుజురాబాద్ రైతు వేదికల తో పాటు కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి, శంకరపట్నం మండలం లోని కేశవపట్నం, వి సైదాపూర్ మండలంలోని సైదాపూర్, జమ్మికుంట మండలంలోని తనుగుల, వీణవంక మండలంలోని చల్లూర్, ఇల్లందకుంట మండలంలోని మల్యాల రైతు వేదికల్లో ఈ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రైతులందరూ పాల్గొని ఈ ప్రత్యక్ష ప్రసారం వీక్షించి రైతు పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అయ్యప్ప ఆలయంలో 18వ వార్షికోత్సవ వేడుకలు

**-అంబరాన్ని తాకిన స్వామి శరణు ఘోషలు**



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంగా పేరొందిన గోదావరీ తీరస్థ ధర్మపురి పుణ్య క్షేత్రంలో జాతీయ రహదారికి పక్కన శ్రీమతి భీమనాతి మంగ, అశోక్ దంపతులు దాతలుగా, ధారాదత్తం గావించిన స్థలంలో అయ్యప్ప భక్తుల సంకల్ప బలంతో, పదు నెనిమిది ఏళ్ల క్రితం నవంబర్ మాసంలో రూపు దిద్దుకున్న అయ్యప్ప స్వామి ఆలయంలో, అయ్యప్ప స్వామి, శ్రీగణపతి, శ్రీసుబ్రహ్మణ్య స్వామి, మాలికా పురోత్తమ మాంజామాత సహిత ఆలయంలో శుక్ర వారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయాత్ పూర్వం 5 గంటలకు నిత్య పూజతో ప్రారంభించి, 7 గంటల నుండి అయ్యప్ప ఆలయం నుండి ప్రారంభించి, గురుస్వాముల ఆధ్వర్యంలో, లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మీదుగా ప్రధాన రహదారిపై గోదావరి నది వరకు దీక్షాపరులు దైవ ఉత్సవ విగ్రహాలు చేబూని రాగా, దీక్షా పరులైన భక్తులు అయ్యప్ప శోభా యాత్ర నిర్వహించారు.జల యాత్రలో భాగంగా గోదావరి నదిలో వారుణోపనిషత్తు యుక్తంగా అభిషేకాదులు నిర్వహించి, పంచలోహ ఉత్సవ విగ్ర హాలను అభిషేకించి, చేత గైకొని, ఊరేగింపుగా అయ్యప్ప ఆలయానికి చేరు కున్నారు. గురుస్వామి పెండ్యాల బాలకృష్ణ శర్మ, కషోజ్జల రాజేశ్ శర్మ, తదితర యాజ్ఞికులు, గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, దీక్షాపరులు, మండల ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**విప్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం**

శుక్రవారం అయ్యప్ప ఆలయం వార్షికోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ సహకారంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ స్వయంగా పాల్గొని స్వాములకు, భక్తులకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో స్వయంగా భోజనాన్ని వడ్డించారు. కలిసి ఆరగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆలయానికి సంబంధించి కమాన్ నిర్మాణం తదితర అంశాలను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని, తప్పకుండా కమాన్ నిర్మాణంతో పాటు ఆలయ అభివృదికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని,ఆ మణికంఠుడి కరుణ కటాక్షాలు నియోజక వర్గ ప్రజానీకం పైన ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

**హరిహర క్షేత్రంలో అంబర చుంబిత భక్తి పారవశ్యం**

నిత్య భక్తజన సందడితో అలరారుతున్న ధర్మపురి క్షేత్రం, శుక్ర వారం అపర వైకుంఠపురియై అలరారింది. క్షేత్రంలో అయ్యప్ప స్వామి సహిత శ్రీగణపతి, శ్రీ సుబ్రహ్మణ్య మూర్తి, మాలికా పురోత్తమ మంజామాత సహిత నూతన నిర్మిత ఆలయంలో పదునెనిమిదవ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించిన సందర్భంగా, దర్శనాభిలాషులై ఏతెంచిన నిత్య భక్తులతో నిండిన క్షేత్రం భక్తజన సంద్రమైంది. అయ్యప్ప స్వామి భక్తుల భక్తి పార వశ్యం అంబరాన్ని చుంబించింది. కార్తీక కృష్ణ పక్ష త్రయోదశి తో కూడిన చతుర్దశి యుక్త శుక్ర వారం పర్వదినాన గోదావరీ నదీస్నానాలకై ఉదయాత్పూర్వమే చేరుకున్న భక్తులు, అయ్యప్ప దీక్షా పరుల, నిత్యదర్శనాభిలాషుల మేలు కలయికతో క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగిపొర్లింది. అధిక సంఖ్యాకులైన భక్తులు ప్రధానాలయంలో నిత్య కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు దేవస్థానంలో విక్ర యించిన పులి హొర, లడ్డూలు ఇత్యాది ప్రసాదాలు, దేవస్థాన ఉచిత అన్నదాన కార్యక్రమం వినియోగించుకుని, అలసటలతో దేవాలయాల ప్రాంగణాలలోనే విశ్రమించారు. ధర్మపురి సిఐ రాం నర్సింహా రెడ్డి , ఎస్ ఐ ఉదయ్ కుమార్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు.



# మహిళలు, పిల్లల సంక్షేమానికి శుక్రవారం సభ



**-ప్లాస్టిక్ నిషేధాన్ని ఈ సభ ద్వారా ప్రచారం చేయాలి**
**-రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 29 :** కరీంనగర్ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రతి శు క్రవారం నిర్వహిస్తున్న శుక్రవారం సభ మహిళలు, పిల్లల సంక్షేమానికి ఎంతో దోహదపడుతోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.చిగురు మామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి అనంతరం శుక్రవారం సభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ చేశారు. బాల్య వివాహ్ ముక్త భారత్ పోస్టర్ ఆవిష్కరించారు. గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గర్భిణీ, బాలింతల ఆరోగ్యం పట్ల శు క్రవారం సభలో చక్కటి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారానికి ఈ సభ వేదికగా నిలుస్తోందని అన్నారు. ప్లాస్టిక్ నియంత్రించాలని నినాదాన్ని కూడా శు క్రవారం సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రతి గ్రామంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెడతామని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గ్రామస్థాయిలో అధికారులందరి సమన్వయంతో గత ఆరు నెలలుగా ఈ శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభ ద్వారా గర్భిణీలు, బాలింతలు చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారాన్ని సూచిస్తారని తెలిపారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండేలా అంగన్వాడి, ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయంతో తల్లులకు తగు సూచనలు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు సుమారు రూ.50 వేలు ఖర్చయే 60 రకాల పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనివల్ల ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.